## సింగవట్నం జాతరకు ఏర్పాట్లు



సింగవట్నంఆ లయఆ వరణలో నీడ కోసం వేసిన పందిళ్లు

కొల్లాపూర్, జనవరి 12: ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎంతో ప్రాచుర్యం పొందిన కొల్లాపూర్ మండలం సింగవట్నంలోని లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకు కనులపండువగా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు. భక్తుల కోసం క్యూ లైన్లు, చలువ పందిళ్లు, ఆలయాలనికి ప్రత్యేక లైటింగ్ వంటి పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే ఆలయం మైదానంలో పలు రకాల దుకాణాలు, రంగుల రాట్నం, పుష్కరిణి వద్ద భక్తుల స్నానాల కోసం షెవర్ (తుంపర స్నానాలు) వంటివి ఏర్పాటు చేస్తున్నారు.

## డాక్టర్‌గా మారిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఆపరేషన్ అనంతరం కుటుంబ సభ్యులకు పాపను అప్పగిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్, జనవరి 12 : అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ డాక్టర్‌గా మారారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో లింగాల మండలం జీనుగుపల్లికి చెందిన గర్భిణీ ప్రసన్న పురిటినొప్పులతో బాధపడుతుంటే విషయం తెలుసుకున్న ఆయన వృత్తిధర్మాన్ని పాటించారు. అక్కడున్న డాక్టర్లతో కలిసి ఆమెకు సర్జరీ చేయడంతో తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించిన ఎమ్మెల్యేకు పలువురుకృతజ్ఞతలుతెలి పారు.

### ఎమ్మెల్యేకు ఉత్సవాల పత్రిక అందజేత

వంగూరు, జనవరి 12 : మండలంలోని అన్నారం గ్రామంలో ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం అచ్చంపేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నయ్య, నాయకులు రంగారెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా కుడార్తై ఉత్సవం



ఆలయంలో పూజలుని ర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

బిజినేపల్లి, జనవరి 12: మండలంలోని వట్టెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అత్యంత పవిత్రమైన కుడార్తై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, నర్సింహాచార్యులు, తివారి, విజయ్ స్వాముల అర్చకత్వంలో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తుల సమక్షంలో గోదాదేవికి 108 గంగాళాలతో ప్రసాదాలు సమర్పించి ధనుర్మాస విశిష్టతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా కారంపూడి కృష్ణమాచార్యుల ధనుర్మాస వ్రత మహాత్య ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో దేవస్థాన సభ్యులు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



పెద్దకొత్తపల్లిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

పెద్దకొత్తపల్లి, జనవరి 12: మండలకేంద్రంలోని లిటిల్ బర్డ్స్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు వివిధ రకాల ముగ్గులు వేయగా కరస్పాండెంట్ రఘుపతిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి పరిశీలించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నర్సింహతది తరులు ఉన్నారు.

## 15నుంచి ఈదమ్మ బ్రహ్మోత్సవాలు



వెల్దండ, జనవరి 12 : మండలంలోని చెర్కూర్ గ్రామంలో ప్రతి యేటా నిర్వహించే ఈదమ్మ, మాందాత, మాతంగి బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆరాధ్యదైవంగా భావించే ఈదమ్మ ఉత్సవాలను ప్రతి సంవత్సర సంక్రాతి పర్వదినాల్లో ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకొంటారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. సోమవారం సాయంత్రం బండి షిడే, 16న బోనాలు, 17న బండ్లబోనాలు, సవారమ్మబోనాలు, వాహనాలు ఊరేగించనున్నట్లు తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర|| 9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

**EMI PLOTS**

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# యువతకు ఆదర్శం.. వివేకానందుడు

- వాడవాడలా జయంతి
- నివాళులర్పించిన నేతలు, అధికారులు
- యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

నాగర్‌కర్నూల్, జనవరి 12: యువతకు స్వామి వివేకానందుడి ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిదాయకమని పంచగవ్య విద్యాపీఠం డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రసాద్ అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల వనరులశాఖ అధికారిని రమాదేవి, జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ భూపాల్‌రెడ్డి, సూపరింటెండెంట్ జాకీర్‌అలీ, జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### రక్తదానం శిబిరం విజయవంతం

వెల్దండ, జనవరి 12 : మండలంలోని శుక్రవారం పెద్దాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. కార్యక్రమంలో యాదయ్య, శివరాం ఉన్నారు.

### అచ్చంపేటలో

అచ్చంపేటటౌన్, జనవరి 12: పట్టణంలో బస్టాండ్ ఎదుట అమరవీరుల స్తూపం వద్ద క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దిమురళి, క్లబ్‌సభ్యులు పాల్గొన్నారు.

### ఉప్పునుంతలలో...

ఉప్పునుంతల, జనవరి 12: మండల కేంద్రంలో శుక్రవారం వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### బిజినేపల్లిలో

బిజినేపల్లి, జనవరి 12: మండలంలోని ఖానాపూర్‌లో శుక్రవారం స్వామి వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రఘుమారెడ్డి, తిరుపతయ్య, రామన్‌గౌడ్ ఉన్నారు.

### కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జనవరి 12 : పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేశ్, శ్రీ ధర్, వెంకటేశ్, పవన్ పాల్గొన్నారు.

### పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 12: మండలంలో యూనివర్సల్ యూత్ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సర్పం చ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ న ర్సింహ, వెంకటనాగరాజు నివాళులర్పించారు.

### తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 12: మండల కేంద్రంలోని విగ్రహానికి ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆవంచలో యువజనోత్సవంలో బీజేపీ నాయకురాలు శృతి పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, ఎంపీటీసీ లీలావతి, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్ ప్రసాద్ తదితరులు

### బల్మూరులో..

బల్మూరు, జనవరి 12: యువతకు ఆదర్శనీయుడు స్వామి వివేకానంద అని సర్పంచులు రవిచంద్రారెడ్డి, తిరుపతిరావు, పద్మధారసింగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాణాల, తుమ్మెన్‌పేట, చెన్నారంలోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి జయంతిని నిర్వహించారు. లక్ష్మణ్ ఆధ్వర్యంలో తుమ్మెన్‌పేటలో నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో అంజి, సురేశ్ పాల్గొన్నారు.

### కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 12: స్వామి వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్‌గౌడ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నరేందర్‌గౌడ్, క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో డివిజన్ క్లబ్ అధ్యక్షుడు పతంజలి శంకర్‌గౌడ్ వేర్వేరుగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.



కల్వకుర్తిలో రక్తదానం చేస్తున్నయువ కులు




కల్వకుర్తిలో వివేకానందుడి చిత్రంపటం వద్ద లయన్స్‌క్లబ్ బృందం



తిమ్మాజిపేటలోవివే కానందుడివి(గహానికిపూ లమాల వేస్తున్న నాయకులు

# తాగునీటి ఎద్దడి రానివ్వొద్దు

- వచ్చే వేసవి కోసం ముందస్తు చర్యలు చేపట్టాలి
- చెంచుగూడేల్లోనూ నివారణ చర్యలు
- ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, విద్యుత్ అధికారులతో కలెక్టర్ సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 12: రానున్న వేసవిలో గ్రామాలు, మున్సిపాలిటీల్లో తాగునీటి ఎద్దడి రాకుండాచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. వేసవిలో తాగునీటి ప్రణాళికపై శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నాలుగు మున్సిపాలిటీల్లోని 86 వార్డులు, 20 మండలాల్లోని 726 గ్రామాల్లో నీటి వనరుల గురించి ఏఈని కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏ గ్రామంలో ఏసమస్యతో తాగునీరు సరఫరా కావడంలేదు. అందుకు కావాల్సిన మరమ్మతులు, నిధుల అంచనాను సైతం సమావేశంలో కలెక్టర్ నిర్ధారించారు. గ్రామాల్లో మరమ్మతులు అవసరమైన పనులను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇతర చిన్న చిన్న మరమ్మతులకు కావాల్సిన రూ.కోటీ 50 లక్షలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలుంటే పరిష్కరించాలని విద్యుశాఖ ఎస్.ఈ లాలావతిని ఆదేశించారు. గ్రామాల్లో పనిచేసే లైన్‌మెన్లు నీటి వృథా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న ఏడు మాసాల పాటు తాగునీటి అవసరాలకు కావాల్సిన 5 టీఎంసీల నీటిని శ్రీశైలం రిజర్వాయర్లు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్లు 827.9 లెవెల్‌లో 47.44 టీఎంసీల నీరు నిల్వ ఉందని, అందులో 31 టీఎంసీల వరకు డెడ్ స్టోరేజ్‌గా పరిగణించబడుతుందన్నారు. అందుకు అనుగుణంగానే రానున్న వేసవి తాగునీటి అవసరాలకు అనుగుణంగా రిజర్వాయర్లు నీటి లభ్యత ఉండేలా పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి ఏ గ్రామంలో కనిపించకుండా పక్కా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలోని 88 చెంచు గ్రామాల్లోని ప్రజలకు నీటి ఎద్దడికి కావాల్సిన పక్కా ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి చెంచు గూడెంలోని ప్రజలకు తాగునీటి అవసరాలకు కావాల్సిన ఏర్పాట్ల పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు.

నల్లమల ఆవాస ప్రాంతల్లోని మైదాన స్థలాల్లో బోర్‌వెల్స్ వేసి పైపులైన్ ద్వారా తాగునీటిని అందించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 20 మండలాల్లోని 461 గ్రామ పంచాయతీల్లో, నాలుగు మున్సిపాలిటీల్లోని 86 వార్డుల వారీగా కలెక్టర్ తాగునీటి సమస్య వివరాలను ఏఈల ద్వారా సేకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే పరిష్కరించేందుకు పంచాయతీలు, మున్సిపాలిటీల ద్వారా నిధులు విడుదలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అధికారులు అందుకు సంబంధించిన మరమ్మతులు, చిన్న చిన్న పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా నూతనంగా నిర్మించిన 601 ఓవర్ హెడ్ ట్యాంకులు గత పాత నిర్మాణమై ఉన్న 592 ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా నీటి వృథాను అరికట్టి ప్రతిరోజు తాగునీటి అవసరాలకై ప్రజలకు అందించాలని, రానున్న ఏడు మాసాలపాటు ప్రణాళికా బద్ధంగా వివరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకబాడీ కుమార్‌దీపక్, మహబూబ్‌నగర్ సర్కిల్ మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ లీలావతి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్‌రావు, సుధాకర్‌సింగ్, డీఈలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్‌విండో వైస్‌చైర్మన్ పదవికి 18న ఎన్నికలు

వెల్దండ, జనవరి 12 : మండల సింగిల్ విండో వైస్‌చైర్మన్ పదవికి ఈ నెల 18న ఎన్నికలు నిర్వహించనున్నట్లు చైర్మన్ భాస్కర్‌రావు, ఎన్నికల అధికారి శ్రీరాములు తెలిపారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల అధికారి శుక్రవారం విడుదల చేశారు. గతంలో సంజీవ్‌కుమార్ వైస్‌చైర్మన్ పదవికి రాజీనామా చేయగా, ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18న ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నామినేషన్లు, 2 గంటల వరకు విత్‌డ్రా, మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు పోలింగ్, అనంతరం ఫలితాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్యగౌడ్ ఉన్నారు.

## శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న అర్చకులు వేదపండితులు,

శ్రీశైలం, జనవరి 12: ద్వాదశ జ్యోతిర్లింగము.. అష్టాదశ శక్తిపీఠమైన శ్రీశైల మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవ వేడుకలు శాస్త్రోకంగా ప్రారంభమయ్యాయి. ఈవో పెద్దిరాజు దంపతులు శుక్రవారం ఉదయం సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, పూలు, పండ్లతో ముఖద్వారం నుంచి ఆలయ ప్రవేశం చేశారు. అనంతరం యాగశాల ప్రవేశం చేసి లోక కల్యాణం కాంక్షిస్తూ మకర సంక్రమణ పుణ్యకాలంలో ఏడురోజుల పాటు పంచాహ్నిక దీక్షతో ఉత్సవాలు ఘనంగా జరగాలని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను కోరుకున్నారు. ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని తొలుతగా గణపతిపూజ, చండీశ్వరపూజ, కంకణపూజ, కంకణ ధారణ, ఋత్విగ్వరణం, అఖండదీపస్థాపన, వాస్తుపూజ, వాస్తు హోమం ప్రధాన కళశస్థాపన కార్యక్రమాలు జరిపించారు. సాయంత్రం అంకురార్పణలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని మట్టిని తీసుకుని 9 పాలికలలో వేసి నవధాన్యాలను అంకురారోపింజేసే క్రతువును ఘనంగా చేశారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

- పోలీసుల అదుపులో ఎనిమిది మంది, పరారీలో మరో ముగ్గురు
- రూ.2.43 లక్షలు, 10 సెల్‌ఫోన్లు, ఆరు బైకులు స్వాధీనం




స్వాధీనం చేసుకున్న డబ్బు, సెల్‌ఫోన్లతో వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

నాగర్‌కర్నూల్, జనవరి 12: మండల పరిధిలోని వనపట్ల గ్రామ శివారులో పేకాట స్థావరంపై గురువారం అర్ధరాత్రి దాడులు ని ర్వహించి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు మీడియాకు ఎస్సై మహేందర్ తెలిపారు. అదుపులోకి తీసుకు న్న వారిలో అచ్చంపేట, తెలకపల్లి, కోడేరు, నా గర్‌కర్నూల్, పెద్దకొత్తపల్లివాసులు ప్రసాద్‌రావు, రాముడు, మహేశ్‌గౌడ్, శేఖర్, నా గయ్య, శివ, బాల్‌చెన్నయ్య, యూసుఫ్ కాగా, ముగ్గురు దేవ్లా, ఆంజనేయుగౌడ్, ఆంజనేయులు పరారీలో ఉన్నారన్నారు. దాడుల్లో రూ.2.43 లక్షలు నగదు, ఆరు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని, కారు, 10 సెల్‌ఫోన్లు, పేక ముక్కలను సీజ్ చేశామని తెలిపారు. అదుపులోకి తీసుకున్న ఎనిమిది మందిపై కేసు నమో దు చేసి, కోర్టులో హాజరుపరుస్తామన్నారు. వీ రు గతంలో కడ్తాల్, వెల్దండ, పెద్దకొత్తపల్లి, అచ్చంపేట ప్రాంతాల్లో పేకాట ఆడుతూ పట్టుబడ్డారని పేర్కొన్నారు.

## రాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ

వంగూరు, జనవరి 12 : ఈ నెల 22న అయోధ్యలో నిర్మించిన శ్రీరాముడి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా అక్షింతలను శుక్రవారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామభక్తులు భజనలతో ర్యాలీ నిర్వహించి గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

**చారకొండలో..**

చారకొండ, జనవరి 12 : మండలంలోని సిరుసనగండ్ల, అగ్రహారంతండా, అయోధ్యనగర్, గైరానతండా తదితర గ్రామాల్లో శుక్రవారం అయోధ్య రాముడి అక్షింతలు సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు లక్ష్మణ్‌శర్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు రవినాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిరుసనగండ్లలో అక్షింతలను ఊరేగింపు చేస్తున్న గ్రామస్తులు

## కోరం లేక రెండోరోజూ సభ వాయిదా

- సంక్రాంతి తర్వాత అవిశ్వాస తీర్మానం

కొల్లాపూర్, జనవరి 12: మండలంలోని సమస్యల పరిష్కారం కోసం మూడు నెలలకోసారి జరిగే మండల సభలో పలు సమస్యలపై అధికారులు, సభ్యులు చర్చించి వాటికి పరిష్కార మార్గం చూపుతారు. కానీ కొల్లాపూర్‌లో రెండోరోజు శుక్రవారం ఇన్‌చార్జి ఎంపీపీ సభావట్ భోజ్యానాయక్ అధ్యక్షతన జరిగిన సభకు ఎంపీటీసీలు ఎవరూ రాకపోవడంతో కోరంలేక వాయిదాపడింది. సభ ఎప్పుడు నిర్వహించేది ప్రజాపరిషత్ అధికారులు ప్రకటించలేదు. గురువారం జరిగిన సభకు అధికారులతో పాటు ఎల్లూరు ఎంపీటీసీ మంజులచంద్ర శేఖర్‌శెట్టి ఒక్కరే హాజరైన విషయం విదితమే. ఇదిలా వుండగా మహిళా జనరల్ స్థానంలో బీఆర్‌ఎస్ నుంచి ఎంపీపీ సుధారాణి (తన పదవికి రాజీనామా చేయడంతో) ఆ స్థానంలో వైస్ ఎంపీపీగా ఉన్న సభావట్ భోజ్యానాయక్ ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతూ వచ్చారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించడంతో బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు ఏడుగురు అతడిపై తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేస్తూ తిరుగుబాటు జెండాఎత్తారు. ఈ నేపథ్యంలోనే మండలంలో ఉన్న బీఆర్‌ఎస్ సభ్యులంతా సంక్రాంతి పం డుగ తర్వాత ఇన్‌చార్జి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని భావిస్తున్నారు. ఇదే జరిగితే పదవి కోసం బీఆర్‌ఎస్ మహిళా ఎంపీటీసీలు ఎల్లూరులో మంజుల చంద్ర శేఖర్‌శెట్టి, ఎన్మ న్‌బెట్లలో రజితభాస్కర్‌గౌడ్, చింతలపల్లి ఎంపీటీసీ నాగేం ద్రమ్మ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు బోడబం డతండా ఎంపీటీసీ శంకర్‌నాయక్ తెలిపారు.

## 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

- కేంద్ర జలశక్తిశాఖ జాయింట్ సెక్రటరీ రాజ్‌కుమార్‌మిశ్రా

వెల్దండ, జనవరి 12 : 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని కేంద్ర జలశక్తిశాఖ జాయింట్ సెక్రటరీ రాజ్‌కుమార్‌మిశ్రా అన్నారు. శుక్రవారం మండలకేంద్రం రైతు వేదికలో నిర్వహించిన వికసిత్ భారత్‌సంకల్ప యాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎదుట ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా కేంద్ర పథకాలను పరిశీలించి, వికసిత్‌భారత్ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక రైతు వేదికలో సర్పంచ్ భూపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ ద్వారా ప్రారంభించారు. కేంద్రం ద్వారా అమలవుతున్న పలు పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరు భేష్‌గా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను ఆయన శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ నర్సింగ్‌రావు, నాబార్డ్ డీడీఎం నిఖిల్‌పున్న బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.




పతిజ్ఞ చేస్తున్న రాజ్‌కుమార్ మిశ్రా

## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

అచ్చంపేట రూరల్, జనవరి 12: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం డిపో ఆవరణలో టీఎంయూ (నేషనల్ మజ్దూర్ యూనియన్) కార్మిక సంఘం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అశ్వత్థామ రెడ్డితోపాటు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మంత్రి సహకారంతో అచ్చంపేట ఆర్టీసీ డిపోకు నూతనంగా 20 పల్లె వెలుగు బస్సులు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల స్థితిగతులను తెలుసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ గంగాపురం రాజేందర్, టీఎంయూ కార్మిక నాయకులు మోహన్‌లాల్, ఎంఎన్‌రెడ్డి, పాల్గొన్నారు.